# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | రు. 150-00 | రు. 130-00 |
| 11. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 12. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | రు. 80-00 | రు. 70-00 |
| 13. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 14. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 60-00 | రు. 50-00 |
| 15. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | రు. 100-00 | రు. 80-00 |
| 16. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 17. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | రు. 50-00 | రు. 40-00 |
| 18. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 19. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 20. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 21. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 22. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 23. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 24. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 80-00 | రు. 70-00 |
| 25. | చంద్ర కార్టూన్లు | చంద్ర | రు. 120-00 | రు. 100-00 |
| 26. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | రు. 150-00 | రు. 130-00 |
| 27. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 100-00 | రు. 80-00 |
| 28. | వీరవిక్రమార్కుము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | రు. 80-00 | రు.70-00 |
| 29. | తెలుగు నాటక సాహిత్యం-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | రు. 150-00 | రు. 130-00 |
| 30. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |
| 31. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |
| 32. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | రు. 150-00 | రు. 130-00 |
| 33. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 34. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | రు. 150-00 | రు. 130-00 |
| 35. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | రు. 50-00 | రు. 40-00 |
| 36. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 37. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 60-00 | రు. 50-00 |
| 38. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 150-00 | రు. 130-00 |
| 39. | మనిషి మరక | అక్కినపల్లి సుబ్బారావు కథలు | రు. 80-00 | రు. 70-00 |
| 41. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | రు. 120-00 | రు. 100-00 |
| 40. | కథావాహిని - 2011 | 21 మంది రచయితలు | రు. 120-00 | రు. 100-00 |
| 41. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | రు. 80-00 | రు. 70-00 |
| 42. | ఒకే ఒక్క మిథునం *(10 కాపీలు)* | శ్రీరమణ | రు. 400-00 | రు. 300-00 |
| 43. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 150-00 | రు. 130-00 |

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.**
DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'.

సంపుటి : 12
సంచిక : 4
జూలై : 2012

# రచన ఇంటింటిపత్రిక

236

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : మెల్టింగ్ స్నో ఇన్ చికాగో :: చిత్రకారుడు : పద్మశ్రీ డా॥ యస్.వి. రామారావు

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (అ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : బస్సులో విజయవాడ నుండి గుడివాడకు
- పద్మశ్రీ డాక్టర్ యస్. వి. రామారావు 60

## కథలు

మా తోట
- డా॥ కొత్తింటి సునంద 27
కథాపీఠం కథ : ఆకుపచ్చని అనుభవం
- యర్రమిల్లి విజయలక్ష్మి 40
కథాపీఠం కథ : సాక్షి
- నాదెళ్ళ అనూరాధ 46
మెడికల్ స్టోరీ :: శృతి మించిన రాగం
- వేమూరి వేంకటేశ్వరరావు 57
కథాపీఠం కథ : మహా యన
- శ్రీఉదయిని 64
భూదేవతమ్మ - అరిపిరాల సత్యప్రసాద్ 74
చంద్రముఖి
- పి.వి.సత్యనారాయణ 78
ఊతం - కాకాని చక్రపాణి 84

## సీరియల్ రచనలు

శతృదేవోభవ
- వసుంధర 13
రామకాండం
- కవన శర్మ 32
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 92
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## శీర్షికలు

ఉత్తరరచన : ఆడదాని సాహసం(10వ అధ్యాయం) 6-9
పజిలింగ్ పజిల్ - 236
నిర్వహణ : సుధామ 10
సాహితీ వైద్యం - వసుంధర 51
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 91

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో .....**

**2012 రాచకొండ రచనా పురస్కారం అందుకుంటున్న**

**సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి కథ : పంపకాలు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు జీవించి ఉన్న రోజుల్లోనే వారి మొట్టమొదటి నవల 'ఆడదాని సాహసం' వ్రాతప్రతి మేము సంపాదించడం జరిగింది. వారు దానిని మరోసారి చదివి మరీ 'రచన'లో ప్రచురణకు అంగీకరించడం జరిగింది. కానీ వారు పరమపదించిన తరువాత కొన్ని అడ్డంకులు వచ్చిన కారణంగా అప్పుడు ప్రచురణ జరగలేదు. ఆ వివరాలు 'రచన' పాఠకులకు విదితమే! ఆ తర్వాత హక్కుదారులు అనుమతి ఇచ్చిన మీదట ఆ నవల 'రచన'లో 1997 నవంబరు సంచికలో ప్రారంభించబడి ఫిబ్రవరి, 2000 సంచికలో ముగించబడింది. ఈ ప్రచురణ శాస్త్రిగారి స్వదస్తూరీలో ఉన్న వ్రాతప్రతికి నకలు!

అది 'వినోదిని' మాస పత్రికలో ప్రచురింపబడిందని మాత్రమే తెలుసు కానీ ఎంత ప్రయత్నించినా ఆ సంచికలు లభ్యపడలేదు. ఇన్నేళ్లకు 'రచన' రచయిత శ్రీ భాగవతుల రామారావుగారి మందసంలోంచి 1952 నవంబరు సంచిక బయటపడడంతో 'ఆడదాని సాహసం' నవల ప్రచురణ తేదీలు తెలియడం జరిగింది. దాని ప్రచురణ 1952 ఫిబ్రవరిలో మొదలయి 1953 ఫిబ్రవరిలో ముగిసినట్లు తెలియవస్తోంది.

లభ్యమైన 'వినోదిని' సంచికలో ప్రచురింపబడిన 10వ అధ్యాయాన్ని పరిశీలిస్తే వ్రాతప్రతికీ, ప్రచురణ జరిగిన దానికీ స్వల్పమైన మార్పులు చేయబడి ఉండడం మనం గమనించవచ్చు. 'వినోదిని'కి పంపడానికి ఫెయిర్ కాపీ చేసినప్పుడు ఆ స్వల్ప మార్పులు చేయబడి ఉండవచ్చును.

'రచన'లో ప్రచురింపబడిన 10వ అధ్యాయంలోని కొంత భాగం:

❖ ❖ ❖

*సముద్రపొడ్డున సాయంకాలం చీకటి పడుతూండగా కలుసుకున్నాడు రమాదేవిని జగన్నాథం.*

*ఆవేళ కలుసుకోగానే అన్నాది రమాదేవి.*

*“వారం రోజులు మా అన్నయ్య ఇంటికి వెళ్ళి ఉండాలని ఉన్నాదండీ”*

*“నువ్వొచ్చి నాలుగు రోజులయిందా, నాలుగుసార్లకన్నా హెచ్చు కలుసుకోనేలేదు. సాయంకాలం అయిదు గంటల వరకూ గడియారం వైపు చూస్తూ కూర్చోవడమే అనుకో నా పని. ఎప్పుడు ఈ దిక్కుమాలిన కాలేజీలోంచి పైకి పడతానా, ఎప్పుడు నిన్ను చూస్తానా అని ఘుడియల్లెక్కెట్టడమే నా పని. నా కిక్కడ తనివి తీరడం లేదు. ఇంతటితో నాకు సరిపోదు” అన్నాది రమాదేవి, జగన్నాథం చేతిని తన నడుం మీంచి తోస్తూ.*

*“మీ అన్నయ్యంటే ఎవరు? ఇల్లరికం వెళ్ళినతనేనా?”*

*“ఆ”*

*“సరే. నువ్వు వెళ్తావు మీ అన్నయ్య దగ్గరికి. నేను రావడమెలాగ?”*

*“అంతా నేనప్పుడే ఆలోచించేను తెలుసా. నువ్వు నా నౌఖర్ అని చెప్తాను”*

*“బాగుందమ్మా బావుంది. నిజంగానే అన్నావు. నీకు దాసుణ్ణే ప్రస్తుతం నేను. అయినా పైవాళ్ళు చూసి నన్ను దాసుణ్ణి – అంటే నౌఖర్ననుకుంటారా?”*

*“కొంచెం వేషం మార్చాలి. మాయ మీసం పెట్టుకుంటే మొహం మారిపోతుంది. తలపాగా పెడితే పూర్తిగా మారు రూపొస్తుంది”*

*“నా చేత 'ఫేన్సీ డ్రెస్' వేయించాలని ఉన్నాదన్నమాట నీకు. కాని మీసాలు పెడితే ముద్దెట్టుకున్నప్పుడు గుచ్చుకుంటాయిస్మా”*

*“ముద్దు పెట్టుకున్నప్పుడు మీసాల్లాగి పారేస్తాను”*

*“అలాగే చెయ్యొచ్చు. కాని ముద్దు పెట్టుకుందికి ఛాన్సెలా వస్తుంది. నౌఖరీ వాణ్ణి నీ దగ్గిరికి రానిస్తారా?”*

*“ఆ సుళువులన్నీ నేను చూసుకుంటాను. మా అన్నయ్యకి పిల్లల్లేరు. మా వదిన వెర్రిబాగుల్ది. ఇంట్లో ఇంకెవ్వరూ ఉండరు. మన ఇష్టమొచ్చినప్పుడు వీలుచేసుకోవచ్చు”*

*“భేష్. అయితే ఎప్పుడు బయల్దేరుదాం?”*

*“రేపే”*

❖ ❖ ❖

ఫెయిర్ కాపీ చేసేటప్పుడు రచయిత దిద్దిన తుది మెరుగులు గమనించడానికి వీలుగా 'వినోదిని'(నవంబరు, 1952)లో ప్రచురింపబడిన 10వ అధ్యాయాన్ని ఈ సంచికలోని 7–9 పేజీలలో ఇవ్వడం జరిగింది. జూలై 30 రావిశాస్త్రిగారి జయంతి సందర్భంలో ఈ విశేషాలు తెలిసి రావడం కాకతాళీయం! ఏదేమైనా 45 సంవత్సరాల తర్వాత మళ్లీ రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారి మొట్టమొదటి నవల 'ఆడదాని సాహసం' పునఃప్రచురణ 'రచన'లో జరగడం అత్యంత ఆనందదాయకమైన విషయంగా మరలా భావిస్తున్నాం.

**236**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తర రచన



'రచన' క్రమం తప్పకుండా అందుతోంది.

ఈమధ్య మహామహుల మీద మీరు తెచ్చిన ప్రత్యేక సంచికలకు మిమ్మల్ని ఎంత అభినందించినా చాలదు.

డా॥ చిత్తర్వు మధుగారి 'కుజుడి కోసం' చాలా బాగుంది. రచయిత పాఠకుల్ని నాలుగో సహస్రాబ్దిలోకి, కుజ గ్రహం మీదికి నడిపించి తీసుకొచ్చారు.

సంచిక రాగానే వంగూరి చిట్టెన్‌రాజుగార్ని, డి. వెంకట్రామయ్యగార్ని చదివేసి ముందుకు రావాల్సొస్తోంది.

కవన శర్మగారు డా॥ సుబ్బారావుగార్ని గురించి రాసినట్లు ఇంకా వివిధ రంగాల్లో మరుగున ఉన్న మహనీయుల్ని గురించి వ్రాస్తే బాగుండును.

*– కె. వరలక్ష్మి (జగ్గంపేట)*

'రాచకొండ' సంస్మరణ సంచికగా వెలువడిన 'రచన' 1997 దీపావళి సంచిక నేను మిస్సయ్యేను. అది నా దురదృష్టం. 'రచన' 2007 ఆగస్టు సంచిక 'రాచకొండ జ్ఞాపకాల మందసం'గా వెలువడినప్పుడు అందులో 1997 దీపావళి సంచికలోని ఎన్నెన్నో 'జ్ఞాపకాల్ని' పునర్ముద్రించేరు. అందులో 'అల్పజీవి' నవల 'రాచకొండ' వారి మొదటి నవల కాదని, అజ్ఞాతంగా ఉండిపోయిన 'ఆడదాని సాహసం' అన్న నవల వారి మొట్టమొదటి నవల అని ససాక్ష్యంగా చేసిన ప్రకటనను 96వపేజీలో, 'ఆడదాని సాహసం' నవల ప్రచురణ ప్రారంభించిన 'రచన' ప్రత్యేక సంచిక పేజీ 97వ పేజీలో పునర్ముద్రించేరు. ఈ విధంగా 1997 'రచన' దీపావళి 'రాచకొండ' ప్రత్యేక సంచికను మిస్సయిన నాలాంటి వారి అందరి కొరతా తీర్చేరు.

అయితే ఇంత విస్తృతంగా 'రచన' ఆగస్టు 2007 సంచికలో 'ఆడదాని సాహసం' గురించి అనేక విశేషాల్ని చదివినా... ఆ నవలకి సంబంధించిన ఏ జ్ఞాపకాలు నా బుర్రని కెలకలేదు.

కాని కొద్ది రోజుల కిందట చెదపట్టి శిధిలమైన నా కథలు పడ్డ పాత పత్రికల్లో కొన్నింటినేనా retrieve చేద్దామని ప్రయత్నించినప్పుడు కొంతలో కొంత పత్రిక రూపంలో ఆనాటి రెండు 'వినోదిని'లు, ఒక 'చిత్రగుప్త', 'కథాంజలి', 'ఢంకా', 'ఆనంద వాణి' కొన్ని పేజీలు, కలకత్తా ఆంధ్ర సంఘం వారి 1950 'వలస' – మూడు సంచికలు, జంషెడ్‌పూర్ 'సూర్యప్రభ', 'కృష్ణా పత్రిక', 'గుండుసూది' (కొన్ని పేజీలు మాత్రమే) retrieve చెయ్యగలిగేను. Surprise of surprise ఏమిటంటే వాటిలో 1952 నవంబర్ 'వినోదిని'లో 13–17 పేజీల్లో 'ఉదీచి – అవాచి' అన్న నా పెద్దకథ మొదటి భాగం, 30–32 పేజీల్లో, Hold your breath, 'ఆడదాని సాహసం' సీరియల్ పడ్డాయి! ఈ నవంబర్ 1952 'వినోదిని'లో 'ఆడదాని సాహసం' సీరియల్ 10వ అంకం ప్రచురించబడింది. అయితే ఈ సీరియల్ శీర్షిక illustrated mastheadలో ఎక్కడా రచయిత పేరు ప్రకటించబడలేదు.

ఇది చూసేక 2007 ఆగస్టు 'రచన'లో 'రాచకొండ'వారి మొదటి నవల 'ఆడదాని సాహసం' నవల, రాచకొండ వారి 'ఆడదాని సాహసం' నవల ఒకటేనా? వేర్వేరా? అని సందేహం కలిగింది. మరోమారు 'రచన' ఆగస్టు 2007 సంచిక ఓపిగ్గా శల్యపరీక్ష చేస్తే ఆ సంచిక ఆఖరి పేజీలో రెండో కాలమ్ చివరన 'రాచకొండ' వారి దస్తూరితో ఇంగ్లీషులో వారి scribbling యధాతథంగా photostat చేసింది ప్రచురించేరు. అందులో ఇలా ఉంది. "Fair copy finished by 23.9.50. Sent to 'Vinodini' on 14.12.51 by Regd. Book Post. Wrote to the Editor separately on the same day". ఎంతో పట్టి చూస్తే తప్ప 'Vinodini' అన్న అక్షరాలు స్పష్టంగా తెలియలేదు. దీన్నిబట్టి రాచకొండ వారి మొట్టమొదటి నవల 'ఆడదాని సాహసం' 'వినోదిని'లో 1952లో సీరియల్‌గా ప్రచురించబడిందన్న సత్యం ప్రమాణ పూర్వకంగా వెలుగులోకి వచ్చింది.

ఈ accidental discovery నాకు రెండు విధాల గర్వకారణం. రాచకొండవారి మొట్టమొదటి నవల 'ఆడదాని సాహసం' 'వినోదిని'లో ప్రచురించబడిందన్న సత్యాన్ని వెలికి తీయడంలో 'నేను సైతం' ఒకణ్ని అయినందుకు, అంతకంటె గర్వకారణం – ఈనాటి లబ్ధప్రతిష్ఠులైన ఎందరో తెలుగు రచ యితల సరసన ఆనాడు (నా పూర్వాశ్రమం – 1950–64)లో నేను ఆనాటి ప్రముఖ తెలుగు పత్రికల్లో రచనలు చేసేనని నాకు తెలుసు కాని 'రాచకొండ' వారి సరసన కూడా నా కథలు పడ్డాయని ఇప్పటిదాకా నాకు తెలియదు. 60 ఏళ్ల తర్వాత తెలిసిన ఈ నిజం నాకు ఎంతో ఉత్తేజం, ఉత్సాహం కలిగిస్తున్నది.

1964–2004 వరకు – దాదాపు 40 ఏళ్లు – తెలుగు రచనకి, తెలుగు దేశానికి దూరంగా ఉండకపోయి ఉంటే ఈనాడు నేను రచయితగా 'రాచకొండ' ఎత్తుకు ఎదగక పోయినా ఏరాడకొండ ఎత్తుకేనా ఎదిగి ఉండేవాణ్ణి కదా? ప్చ్! రచయితగా ఇప్పుడు నా వయస్సు ఎనిమిదేళ్ళు!

*– భాగవతుల రామారావు (చిత్తరంజన్)*

*(మీరందించిన సమాచారం చాలా విలువైంది. కృతజ్ఞతలు!*
*– సంపాదకుడు)*

సీరియల్ కథ : (గత సంచిక తరువాయి) ([illegible])




## 10

సాయంకాలం సముద్రతీరాన్ని చీకటి పడుతూన్న సమయంలో రమాదేవిని కలుసుకున్నాడు జగన్నాధం.

జగన్నాధం రాగానే రమాదేవి అన్నది: "రేపు బయల్దేరి మా అన్నయ్య ఇంటికి వెళ్ళి వారంరోజులైనా ఉండాలనుంది. ఏమంటావ్."

"ఏం అటువంటి బుద్ధి పుట్టింది?"

"చెప్తా. నువ్వొచ్చి నాలుగు రోజు లయిందా! నాలుగుసార్ల కన్న హెచ్చు కలుసుకోనేలేదు మనం. సాయంకాలందాకా మావాళ్లు నన్ను ఇంట్లోంచి కదలనివ్వరు. అప్పటివరకూ నువ్వు నా కంటపడవు. అంతవరకూ గడియారం చూస్తూ కూర్చోడమే నా పని. ఇక్కడ నాకేమీ హాయిగా ఉండడంలేదు" అన్నది రమాదేవి జగన్నాధానికి దగ్గరగా జరిగి. ఆమె నడుం చుట్టూ చెయ్యివేసేడు జగన్నాధం.

క్రికెట్ మేచ్‌కి సిలోన్ వెళ్తాననే సాకు చెప్పి తన ప్రేయసీ నిలయమైన చెన్నపట్నంలో మకాం వేసేడు జగన్నాధం. కాలేజీలో [illegible] క్లాస్ చదువుతున్న రమాదేవికి ప్రియుడున్నాడనే విషయం ఆమె తలిదండ్రులు ఎరగరు.

"సరే బాగానే ఉంది. మీ అన్నయ్య దగ్గరకి నువ్వు వెళ్ళవచ్చు. కాని నేనెలా వస్తాను."

"నే నంతా ఆలోచించే "ప్లాన్" వేసేను. నువ్వు మా కొత్త బంట్రోతువని చెప్తాను."

జగన్నాధం కొంచెం "షాక్" అయేడు.

"ఏమిటి రమా! నేను నీ బంట్రోతునని చెప్తావు?"

"తప్పేముంది."

"నిజమే. ప్రస్తుతం నేను నీ దాసుణ్ణే అనుకో. కాని పైవాళ్లు నన్ను చూసి బంట్రోతు ననుకోవద్దూ."

"దానికేముంది. వేషం కొంచెం మార్చుకేసరి. మీసం పెట్టుకుంటే రూపంతా మారిపోతుంది. కుచ్చు తలపాగా పెడితే పూర్తిగా మారు రూపొస్తుంది."

"నా చేత "ఫాన్సీ డ్రెస్" వేయించాలని ఉన్నదన్నమాట నీకు, అలాగేకానీ, అయితే ముద్దుపెట్టుకున్నప్పుడు మీసాలు గుచ్చుకుంటాయి సుమా."

"అపుడు మాయ మీసం తీసిపారేస్తాను."

"బాగానే ఉంది.కాని ముద్దుపెట్టుకుందికి ఛాన్సెలా వస్తుంది."

"ఆ సుళువులన్నీ నే చూసుకుంటాన్లే. మా అన్నయ్య చుట్టలు కాలుస్తూ కూచుంటాడు. మా వదినె వెర్రిబాగుల్ది. వాళ్ళకి పిల్లలేరు. ఇంట్లో ఇంకెవ్వరూ ఉండరు."

"అయితే ఇహనేం."

"రేపు బయల్దేరుదామా."

"రైట్."

రెండో రోజు పెంకి వేళ ఇంటిముందు [illegible]

# రామ కాండం

(గత సంచిక తరువాయి)

## నాలుగవ కాండం

## రెండు విల్లులు

**ద**శరథుడు పంపగా రామలక్ష్మణులు విశ్వామిత్రుడితో బయల్దేరారు. ఒక్కొక్కరు రెండేసి అమ్ములపొదులు ధరించారు. చెరో విల్లు చేతపట్టారు. బాణాలు సంధించినపుడు వింటినారి వలన వేళ్ళు కోసుకుపోకుండా ఉడుము తోలుతో చేసిన అంగుళి త్రాణాలు (రక్షలు) ధరించారు. గొప్ప ఖడ్గాలు మొలలకు వేళ్ళాడదీసుకున్నారు. వారు సరయూనది దక్షిణాన ఒకటిన్నర ఆమడల దూరం వెళ్ళాక రాముడిని కాళ్ళూ చేతులూ కడుగుకొని రమ్మన్నాడు విశ్వామిత్రుడు. అతడికి అలసట, జ్వరాలు రాకుండా ఉంచే బల, అబల అనే రెండు ఆరోగ్య మంత్రాలు నేర్పాడు. వారా రాత్రి సరయూ నది గట్టున గడ్డి పరచుకొని నిదురించారు.

తెల్లవారగానే 'కౌసల్య కొడుకా! లే!' అంటూ విశ్వామిత్రుడు నిద్రలేపాడు.

ఆ మాటలకి రామలక్ష్మణులు లేచి కాలకృత్యాలు తీర్చుకొన్నారు. ఆపైన విశ్వామిత్రుడికి పాదాభివందనం చేసి అతని వెంట నడిచారు. నడచి సరయూ నది గంగలో చేరే చోటుకి చేరుకొన్నారు.

అక్కడో ముని ఆశ్రమం ఉంది.

మన్మథుడు శివుని కంటి జ్వాలకి అంగ త్యాగం చేసిన ఆ ప్రాంతానికి అంగదేశం అని పేరు కలిగింది.

ఆ రాత్రి వారక్కడ విశ్రమించి మర్నాడు గంగ దాటడాని కుపక్రమించారు. సరయూ నది తలం గంగ తలం కంటే ఎత్తు. అది గంగలో పడ్తున్నప్పుడు పుట్టే శబ్దాన్ని వారు విన్నారు.

నది దక్షిణపు ఒడ్డున భయంకరమైన అరణ్యం కనిపించింది వారికి. ఆ ప్రదేశం చాలాకాలం జనంతోను, ధనధాన్యాలతోను ఉండేది. ఆ తరువాత తాటకి అనే యక్షుకి అక్కడకి వచ్చి ఉండసాగింది. ఆమె సుందోపసుందులనేవారిలో సుందుడి భార్య. ఆమెకి మారీచ సుబాహులనే పుత్రులు ఉన్నారు. వారు అక్కడి ప్రజలను తమ బలంతో పీడించసాగారు. అగస్త్యుడు సుందుడిని చంపేసాడు విసుగువచ్చి. ఆపైన దక్షిణాపథానికి వెళ్లిపోయాడు.[1] దాంతో సుకేతుడనే గొప్ప యక్షుడి కూతురైన తాటకి ఆ మహర్షి స్వస్థలం అయిన ఆ దేశాన్ని నాశనం చేస్తోంది.

"రామా! నువ్వు తాటకిని సంహరించాలి" అని విశ్వామిత్రుడు రాముడికి చెప్పాడు.

"మహాత్మా! స్త్రీలను చంపడం పాపం కదా?" అని రాముడడిగాడు.

"పూర్వం విరోచనుడి కూతురైన మందరని ఇంద్రుడూ, భృగుమహర్షి భార్య అని కూడా చూడకుండా శుక్రుడి తల్లిని విష్ణువూ సంహరించారు! చెడ్డపనులను స్వయంగా చేసే స్త్రీలను చంపవచ్చు" అని చెప్పాడు విశ్వామిత్రుడు.

"భృగు మహర్షి భార్య పులోమ కదా! ఆమె అంత చెడ్డపని ఏం చేసింది?" అని రాముడడగగా

"ఇంద్రుడి చేత పీడింపబడిన ఒక రాక్షస స్త్రీకి శరణు ఇచ్చింది. ఆ సమయంలో శుక్రుడు దేవతల మీద కోపంతో వారిని శిక్షించే శక్తిని సంపాదించటానికి అన్ని ఆలోచనలూ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

---

[1] *అగస్త్య నక్షత్రాన్ని మొదట గుర్తించిన ఖగోళ శాస్త్రజ్ఞుడు అగస్త్యుడని ఒక ఊహ. భూమి అక్షం చివర్లు ఖగోళ ఉత్తర దక్షిణ ధృవాల చుట్టూ తిరగటం వలన విషబిందు చలనం జరుగుతోంది. దాని ఆవృత్తకాలం 25725 సంవత్సరాలు. అగస్త్యుడికి పూర్వం దక్షిణాది వారు ఆ నక్షత్రాన్ని చూసి ఉండినా ఉండవచ్చు. అది కనబడటానికి మధ్యాహ్న రేఖమీద కనీసం $5^o$ లేక $6^o$ ల ఎత్తున ఉండాలని ఊహిస్తే అది కురుక్షేత్రవాసులకి సా.శ.పూ. 3200 సంవత్సరం తరువాతే కనబడే అవకాశం ఉంది. సుందుడి వలన తాటక వలన విసిగిపోయిన అగస్త్యుడు సుందుని చంపి వింధ్య దాటి వెళ్ళిపోయాడు. వింధ్య దాటే సమయంలో అతను ఆ నక్షత్రాన్ని (కానొపస్) గుర్తించి ఉంటాడు. అది రమారమి సా.శ.పూ. 3600లో జరిగి ఉంటుంది. దీని గురించిన వివరాలు http://oldthoughts.wordpress.comలో అగస్త్యుడి కింద చూడవచ్చు.*

## సాహితీ వైద్యం
నిర్వహణ: వసుంధర



# ముందుమాట
## ప్రతిభకు పట్టం

**ఒ**క రోజు ఉదయం శ్రీమతిని పిలిచి, 'నా గురించి నీ అభిప్రాయమేమిటి? ప్రతిభావంతుణ్ణా, కాదా?' అన్నాను.

ఓ ప్రభుత్వ సంస్థకు డైరెక్టరుగా రిటైరయ్యాను. ఉద్యోగంలో ఉండగా సమర్థుడినేకాక, నిజాయితీపరుణ్ణనీ పేరు తెచ్చుకున్నాను. ఆపైన కవిత్వం వ్రాస్తాను. నేను వ్రాసిన కవితా సంపుటాల్లో ఒకదానికి ఓ ప్రముఖ సంస్థ బహుమతి కూడా ఇచ్చింది. అందుకు నా హోదా కారణమని కొందరు అసూయాపరులంటే, హోదా ఉపయోగించు కుంటే ఈపాటికి సాహిత్య అకాడెమీ అవార్డే వచ్చేదని కొందరు అనసూయాపరులంటారు.

శ్రీమతి సాక్షాత్తూ అనసూయే కదా, 'దేశంలో మీలాంటి ప్రతిభావంతుల్ని వేళ్లమీద లెక్కపెట్టొచ్చు' అంది. అంతలో అమెరికా నుంచి అబ్బాయి ఫోన్. 'రెండు నెలల్లో యూరోప్ యాత్ర ప్లాన్ చేస్తున్నాం. మీరూ రావాలి' అన్నాడు వాడు.

అందుకు తక్కువేం అవదు. వాడు ఇటీవలే మెర్సిడెస్ వాన్ కొన్నాడు. ఇంటిమీది అప్పు ఇంకా తీరలేదు. పిల్లల్ని చూడ్డానికి ఇంట్లో నానీని పెట్టుకున్నాడు. కోడలూ ఉద్యోగం చేస్తేనేం – ఎంత అమెరికా చెట్టుకి అంత అమెరికా గాలి. ఆ మాటే అంటే, 'అదంతా నేను చూసుకుంటాగా' అంటాడు అబ్బాయి. ముళ్లపూడివారు అప్పారావు మీద జోకులు కుప్పించి ఉండొచ్చు కానీ – అమెరికాలో కుప్పించి ఎగసిన కుండలంబుల కాంతి మొత్తం అప్పారావులదే!

'ఈ ప్రయాణం వచ్చే ఏడాదికి పెట్టుకో నాన్నా!' అన్నాను గోముగా. వాడు నా మాట కాదనలేదు. కానీ తన మాట నెగ్గించుకునే ఉపాయం తెలుసు కాబట్టి, 'మీ కోడలొప్పుకోదు' అన్నాడు.

మామూలుగా ఐతే ఇలాంటి విషయాల్లో నేను జోక్యం చేసుకోను. కానీ ఇప్పటి సంగతి వేరు. 'కోడలికోసారి ఫోనియ్యి' అన్నాను. ఇచ్చాక, 'ఈ ట్రిప్‌కయ్యే డబ్బుని బాంకులో దాచుకోండి. ఎంత అమెరికా ఐనా ఎంతోకొంత వడ్డీ వస్తుంది. వచ్చే ఏటికి నేనో ఆఫర్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను. వస్తే మిమ్మల్నందర్నీ యూరోప్ తిప్పే బాధ్యత నాది. లేదూ అప్పుడే చూద్దాం. సరా?' అన్నాను.

ఆ ఆఫర్ గురించి తెలుసుకోవాలని కోడలు కుతూహల పడింది కానీ నేను చెప్పలేదు. చెప్పకపోయినా ఆమె నా ప్రతిపాదన ఒప్పుకుంది. కూతుళ్లకి పుట్టింటాశ, కోడళ్లకి అత్తింటాశ సహజం కదా!

అబ్బాయి ఈ విషయాన్ని ఆస్ట్రేలియాలో ఉంటున్న తన చెల్లెలికి చెప్పేదనుకుంటాను. రెండ్రోజులు తిరక్కుండా సింగపూర్ యాత్ర చేద్దామంటూ తనూ ఓ ఫోన్ కొట్టింది మా అమ్మాయి. అబ్బాయికి చెప్పినట్లే దానికీ చెప్పి ఓ ఏడాది ఆగమన్నాను. అది కూడా అబ్బాయి లాగే స్పందించి అల్లుడొప్పుకోడంటే – కోడలికి చెప్పిందే అల్లుడికీ చెప్పాను. అత్తింటాశలో అల్లుడెప్పుడూ కోడలి కంటే ఏడాకులెక్కువ చదవడమే కాదు, అది తన హక్కు అని కూడా అనుకోవడం మన సంప్రదాయంకదా! అతగాడూ ఒప్పుకున్నాడు.

ఇదంతా గమనించిన నా శ్రీమతి, 'ఐతే నా బంగారం, మీ షేర్లూ అమ్మేయాలని నిర్ణయించారన్నమాట! అలాంటప్పుడు ప్రయాణాలు ఈ ఏడాదే పెట్టుకోవచ్చుగా, వచ్చే ఏడాది దాకా ఆగడమెందుకూ?' అంది.

రిటైరవగానే వచ్చిన బెనిఫిట్స్‌లో కొంత బంగారం, కొన్ని షేర్లు కొన్నాను. బిస్కట్ రూపంలో ఉన్నా బంగారం ఆడవాళ్ల జన్మహక్కు కాబట్టి అది తనదనుకుంటుంది శ్రీమతి. షేర్లు తన పేరునే కొన్నా నావేననుకుంటుంది. ఇవి కొన్నట్లు పిల్లల్కి తెలియదు. మరి మా అదృష్టం – ఇప్పటికి బంగారం ఐదు రెట్లు, షేర్లు ఎనిమిది రెట్లు పెరిగాయి. పిల్లల డబ్బుతో కాకుండా మా డబ్బుతో మేమూ, పిల్లలూ దేశ విదేశాలు తిరగాలని ఎన్నాళ్లుగానో శ్రీమతి కోరిక. అది తీరే సమయం వచ్చిందనుకుంటోందిప్పుడు.

'ఈ ఏడాది కొత్త రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. అభ్యర్థి విషయంలో ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు. ఏ పార్టీకీ చెందని ప్రతిభావంతులు, నిజాయితీపరుల కోసం చూస్తున్నారుట. నాకూ అవకాశం లేకపోలేదు' అన్నాను శ్రీమతి ప్రశ్నకి బదులుగా.

'ఆకాశానికి నిచ్చెనలేస్తే వేశారు కానీ – ఇది నా ప్రశ్నకి జవాబు కాదు' అంది శ్రీమతి.

'దానికే వస్తున్నాను. మన దేశంలో ఈ విషయంలో ప్రతిభకి పట్టం కట్టేది దేశాటనకేగా! అది యూరోపూ, సింగపూరులతో మొదలెట్టాలని నా కోరిక. మరి అవి ఇప్పుడు చూసేస్తే ఎలా? అందుకే మనవాళ్లని కాస్త ఆగమన్నాను' అన్నాను.

– వసుంధర

## ఉత్తరాలు

ఎస్., ఈ మెయిల్

**ఎ**నిమిదేళ్ల క్రితం ఒక అనువాద గ్రంథాన్నీ, ఐదేళ్ల క్రితం నా మొదటి కథా సంపుటాన్నీ స్వంత ఖర్చులతో ప్రచురించాను. ప్రశంసలు లభించాయి కానీ పుస్తకాలు అమ్ముడుపోక ఆర్థికంగా నష్టపోయాను. మళ్లీ ప్రచురణకు పూనుకోలేదు.

✪ **పుస్తక ప్రచురణ విషయంలో లబ్ధప్రతిష్ఠులతో సహా చాలామంది రచయితల అనుభవమూ ఇదే.**

...కథలు వ్రాసి ఒకటి రెండు పత్రికలకు పంపాను. కొన్ని పోటీలకు కూడా పంపాను. ఎన్నిక కాలేదు. నిరుత్సాహం కలిగింది. నాకు కథలు వ్రాసే అర్హత లేదా?

✪ **కథలు వ్రాయడానికి అర్హత అవసరం లేదు. ప్రచురణ**

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# బస్సులో విజయవాడ నుండి గుడివాడకు

నేను గుడివాడకు వెళ్ళాలి బస్సులో. విజయవాడ బస్సు స్టేషన్‌లో టిక్కట్టు కోసరం నిలబడ్డాను క్యూలో. ఎప్పటికి క్యూ కదలదు. టిక్కట్టు ఇచ్చే అతను కటకటకాల వెనుక, ఓ గదిలో కూర్చొని ఏవో టిక్కట్లు లెక్కపెట్టుకుంటున్నాడు. టిక్కట్లు అమ్మడం లేదు. ప్రక్కన మరెవరో, టిక్కట్లు ఇచ్చే అతని ప్రక్క కూర్చొని ఉన్నాడు. అతను టిక్కట్లు ఇవ్వడం లేదు. ఊరికెనే కూర్చున్నాడు. నేను వెళ్ళి, "ఏమండి మీరు గుడివాడ వెళ్ళే బస్సుకు టెక్కట్టు ఇస్తారా?" అని అడిగితే –

"నేను ఇవ్వను ప్రక్కనున్న అతనే ఇస్తాడు" అన్నాడు.

"మరి ఆయన ఇవ్వడం లేదే?"

"ఇస్తారు సార్" అన్నాడు.

గుడివాడకు టిక్కట్లు ఇవ్వవలసిన అతనికి ఈ సంభాషణతో ఏమి సంబంధం లేదు. తన పనిలో తాను ఉన్నాడు. క్యూలో నిలబడి, ఓపిగ్గా, సైలెంట్‌గా ఉన్నారు అందరూ – టిక్కెట్లు కావలసిన వారు – గుడివాడకు.

టికెట్ కౌంటరు దగ్గర కొన్ని బాక్సులు ఉన్నాయి. ఒక్క దానిమీద 'గుడివాడ'కు అని వ్రాసి ఉంది, బోర్డుపై. డ్రైవరుని అడిగాను – "ఈ బస్సు ఎక్కితే టిక్కట్టు ఇస్తారా కండక్టరు గారూ?"

"టిక్కట్టు బస్సులో ఇవ్వరు. బుకింగ్‌లో కొని బస్సు ఎక్కాలి. ప్రక్క బస్సు భీమవరంది. అది ఎక్కండి. గుడివాడ వెళ్ళి అక్కడ నుండి భీమవరం వెళ్తుంది. బస్సులోనే టిక్కట్టు ఇస్తారు గుడివాడ వెళ్లేందుకు" అన్నాడు.

భీమవరం బస్సు ఎక్కాను, హాయిగా గుడివాడలో దిగవచ్చు అని. మగవాళ్ళు కూర్చునే సీట్లు, ఆడవారికి సీట్లు విడివిడిగా ఉన్నాయి. నేను మగవాళ్ళు కూర్చునే సీటులో కూర్చున్నాను. బస్సు రెండు నిమిషాల్లో కదిలింది. గుడివాడకు వెళ్ళవలసిన వారు టిక్కట్టు కొనేందుకు ఇంకా క్యూలోనే నిలబడి ఉన్నారు. టిక్కట్లు అమ్మే అతను ఏవో టిక్కట్లు చూచుకుంటున్నాడు ఇంకా. ఎవరికీ ఈ బస్సు ఎక్కవచ్చు గుడివాడకు అని తెలియదా!

బస్సు ప్రయాణం చేస్తున్నది. అరగంట అయిన తర్వాత ఏదో ఊరిలో ఆగింది. అక్కడ నలభై ఏండ్ల లావుపాటి ఆవిడ, పదిహేడు పద్దెనిమిది ఏండ్ల సన్నటి కుఱ్ఱాడు ఎక్కారు. మరొక ఆవిడకు ఇరవై అయిదు ఏండ్లు ఉండొచ్చు. ఆవిడ వాళ్ళతోనే ఉన్నది. ముగ్గురు ఎక్కారు. ఒక్కసారే ఎక్కారు.

ఆడవాళ్ళు ఉన్న సీట్లో ఒక భార్య, భర్త గాబోలు ఉన్నారు. వాళ్ళకు ముప్ఫై సంవత్సరాల వయసు. ఆడవాళ్ల సీట్ల వరుసలో ఇద్దరు మగవాళ్లు ఉన్నారు. వాళ్లు ఏభైవ పడిలో ఉండవచ్చు. ఇద్దరు ఆడవాళ్ళు, కుఱ్ఱాడు నిల్చొనే ఉన్నారు.

బస్సు పోతున్నది కాలువ ప్రక్కగా.

నా ఉద్దేశ్యంలో ఆడవాళ్లు ఉన్నచోట కూర్చొన్న ఇద్దరు మగ వాళ్ళు లేవాలి. లేవలేదు. అలాగే కూర్చున్నారు ఏమి పట్టనట్టు.

కండక్టరు వాళ్ళను లేవమని అడగనూ లేదు. నిలబడి ఉన్న ఆడవాళ్ళు ఇద్దరూ అలాగే నిలబడ్డారు, మామూలే కదా ఇది అని గాబోలు. భార్యా, భర్తలు కూర్చొన్న సీటు, ఆడవాళ్ళదిగదా! భర్తయినా లేస్తాడా? లేదే. భార్య దగ్గరకు లాక్కున్నది భర్తను – ఒకవేళ పొరపాటు చేసి తాను లేస్తాడేమోనని గాబోలు. నేను నా సీట్‌లో కూర్చున్నాను. చూస్తున్నాను జరుగుతున్నదంతా. నాకు అంతా క్రొత్తగా ఉన్నది. ఆడవాళ్ళ సీట్లలో ఉన్నవారు ఎందుకు లేవరా అన్నది చిత్రం నాకు.

మగవాళ్ళు ఇద్దరు కూర్చొనే సీటు వెనుక సీనియర్ సిటి జన్స్‌కు అని వ్రాసి ఉన్నది సీటు వెనుక. అక్కడ కూర్చున్న మగ వాళ్ళు ఇద్దరు ఏభై సంవత్సరాల వయసు వాళ్ళు. సీనియర్ సిటిజెన్స్ కాదు. వాళ్ళూ లేవలేదు. బస్సు పోతున్నది కాల్వ ప్రక్కగా. గతుకుల రోడ్డుపై బస్సు గంతులు వేస్తున్నది. ఎక్కి తొక్కి పడుతున్నారు ప్రయాణీకులు. ఇది మామూలే బస్సుకు.

నేను నిల్చున్న ఆవిడను – లావుపాటి ఆవిడను – చూస్తు న్నాను. ఆవిడకు కష్టంగానే ఉన్నది నిల్చోవడం కుదుపుతున్న బస్సులో.

"ఏమండి మీరు కూర్చోండి" అని లేచి నిలబడ్డాను నా సీటులో నుండి.

ఆవిడ ముఖం విప్పారింది.

"అరేయ్! నువ్వు కూర్చోరా" అన్నది కుఱ్ఱాన్ని. ఏమి సంకోచం లేకుండా, వెంటనే నా సీటులో కూర్చున్నాడు హాయిగా.

ఇది చోద్యమే. నేను ఆవిడను కూర్చోమన్నాను పాపం నిలబడి ఇబ్బంది పడ్తున్నది గదా అనుకుని. అలా జరగలేదే! కూర్చున్న కుఱ్ఱాడు, దుక్కలా ఉన్న అతను, నువ్వు (అమ్మో, అక్కో) కూర్చో" అని అడుగవలసింది. అడగలేదు. ఆడ మగవాళ్ళకు తారతమ్యాలు లేవా? వయసులో తనకంటే పెద్ద ఆవిడకు ముందుగా చోటివ్వాలి గదా కుఱ్ఱాడు. ఊఁ ఊఁ. అలా జరగలేదు. ఇండియాలో అందరూ ఇలాగే ప్రవర్తిస్తారా? ఒక్క ఆంధ్రలోనేనా ఇలా? నాకు తెలియదు.

# ప్రత్యేక రచన



నేను ఇచ్చిన చోటు ఆవిడకు – నిలబడగల వయసులో ఉన్న కుఱ్ఱాడికి కాదు. ఇతనికైతే అసలు నేను సీటు ఇచ్చేవాడ్నే కాదు. నా వయసు అరవై ఎనిమిది సంవత్సరాలు. ఇప్పుడు జరిగిన అన్యాయానికి నా మనసులో బాధగా ఉన్నది. అనుకున్న న్యాయం జరుగలేదు ఆవిడకు. ఆవిడకు పట్టలేదా నేను ఎందుకు లేచాను అని, లేక తట్టలేదా? అంత వివక్షత లేకుండా ఉంటారా ఎవరైనా? అసలు నేను లేవడం నాదే తప్పు. బూడిదలో పోసిన పన్నీరు అయింది నా మంచితనం. నన్ను ఓ వెఱ్ఱి వెంగలప్ప క్రింద కట్టింది పెద్దమనిషి అనుకున్న ఈవిడ.

ఎవడో ఈ ప్రాంతాలవాడు కాదులా ఉన్నాడే. అమాయకుడు ఈ బస్సులో ప్రయాణం చేస్తున్నట్లున్నాడు. మా సంగతి తెలియదు. అవసరాన్ని మా ఇష్టం వచ్చినట్లుగా ఉపయోగించుకుంటాం. ఏదో సీటులో నుండి లేచాడు గనుక వీడు చెప్పినట్లుగా కూర్చుంటానా! నా ఇష్టం వచ్చిన వాళ్ళను కూర్చోపెడ్తాను. ఒక్కసారి సీటు నాకు ఇస్తే నిర్ణయాలు నావి, నా ఇష్టం. వీడి ఇష్టాలతో నాకేమిటి పని?

అందరం ప్రయాణం చేస్తున్నాం. బస్సు మెత్తగా వెళ్తున్నది. నాలోనే ఈ కుదుపులన్ని. చెప్పాలనిపిస్తుంది మనసులో పడ్తున్న మథన ఈవిడతో. భరించలేని కుములుతున్న నా ఆవేదనను.

"ఏమిటమ్మా నా గురించి నీ ఆలోచనలేమిటి? అంత సునాయాసంగా అతన్ని, నిలబడగల యువకుణ్ణి కూర్చోపెట్టావే, నీకిచ్చిన అవకాశాన్ని అతనికిచ్చి నీకు నీ బంధుత్వంపై అంత ప్రేమనా? అది గ్రుడ్డి ప్రేమేమోనని ఏమైనా తలచావా? 'అమ్మా, (అక్కయ్యా) నేను కూర్చుండడమేమిటి నువ్వు కూర్చో' అనలేని వాడా ఆ కుఱ్ఱాడు? అలా తయారుచేసి మలచావా అతన్ని. అది వినయం అనుకుంటున్నావా నీ పట్ల. నేను అలా అనుకోవడం లేదు. ఎందుకని నీలా? వచ్చిన అవకాశాన్ని తీసికొని అనుభవించు, ఇతరులకు పంచడం గాని, ఇవ్వడం గాని చేయక అని మలచావా అతన్ని. నేను వదలిన నా సౌఖ్యాన్ని గుర్తించి గౌరవించావా? లేదే. నువ్వు వదలిపెట్టావే సౌఖ్యాన్ని. అది గ్రుడ్డి ప్రేమ క్రింద రాదా? నీవు చేసిన పని బూడిదలో పోసిన పన్నీరు అయింది అని నేను తలు స్తున్నాను. నేను చేసిన పని బూడిదలో పోసిన పన్నీరే! మనిద్దరం త్యాగం చేయడం ఆ కుఱ్ఱాడి కోసమా?

బస్సు సగం దూరం వచ్చింది.

గుడివాడ చేరేందుకు నాలో తడబడలు బుడగలు వేస్తు న్నాయి. నా జీవిత అనుభవంలో ఇది క్రొత్తగా వుంది. నేను నివసించిన దేశాల్లోనివారు ప్రవర్తించేలా కాకుండా, భిన్నంగా ఉంది ఇక్కడ అని కలవరపడుతున్నాను.

"ఏమిటి? మీరు చాలా సేపటినుండి నుంచున్నారు. మీరు కూర్చోండి. లేరా అబ్బాయి – వారు కూర్చుంటారు" అన్నది ఆ లావుపాటి ఆవిడ.

అది ఓ కుదుపు కుదిపింది నన్ను. నేను అనుకుంటున్నదంతా తనకు ఎలా తెల్సింది? నా మనోభావాలు కెరటాలుగా మారి ఆవిడ తీరాన్ని చేరాయా? టెలిపతి తెలుసా ఈవిడకు? ఆశ్చర్యంలో మునిగి తేరుకోలేకపోయాను.

కుఱ్ఱాడు నా వంక చూస్తున్నాడు. లేవడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

"లేవవద్దు. కూర్చో" – అన్నాను అతనితో.

ఆవిడతో అనుకుండ ఉండలేకపోయాను. నా భావాన్ని తెలియచెప్పకపోతే నాకు నేను మోసగించుకుంటున్నాను అన్న మాట.

అనేసాను, ఎలా అయితేనేం – "మీరు కూర్చుంటారని నేను లేచి మీకు చోటిచ్చాను. అంతేగాని ఆ కుఱ్ఱవానికి గాదు. కూర్చోనివ్వండి అతన్ని. నేను నిల్చుంటాను. ఫరవాలేదు"

"ఏదో పిల్లవాడుగదా అని కూర్చోపెట్టాను" అన్నది. అంతకంటే ఎక్కువ సంజాయిషీ లేదు. లేవబోయిన కుఱ్ఱాడు కూర్చున్నాడు. అతనికి ఈ గందరగోళంతో సంబంధం లేదు. ఒక్క నిట్టూర్చి, "హమ్మయ్య! ఇక నేను కూర్చున్న చోటునుండి లేవక్కర్లేదు" అని తలచాడు గాబోలు – హాయిగా చతిగిలబడ్డాడు సీటులో.

నేను మాత్రం నా గుండెల్లో అప్పటివరకు ఉన్న నా మనోభావాన్ని కూడా బ్రద్దలు కొట్టుకుంటున్నట్లు చెప్పాను ఆవిడతో. నీళ్లు నమలలేదు. నా ఆత్మగౌరవాన్ని కాపాడుకున్నాను. చెప్పలేని ధైర్యం కాదు. చెప్పి ద్విగుణీకృతమైన శక్తి తెచ్చుకున్నాను. తేలిక పడింది మనసు. బాగా గాలి పీల్చాను, నా ధైర్యానికి మెచ్చు

(మిగతా భాగం పత్రికలో చదవండి)

**పద్మశ్రీ డాక్టర్ యస్. వి. రామారావు**

# ADVANCE BOOKING OPENED

**భారతీయ చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఒక చిత్ర నిర్మాణం గురించి రచయిత, దర్శకుడు చేసిన 'హోమ్‌వర్క్' విశ్వరూపాన్నీ, నిర్మాణ కార్యక్రమాల్నీ సమగ్రంగా ప్రతిబింబించిన విశిష్ట గ్రంథరాజం!!**




సైజు : 1/4 డెమీ
పేజీలు : 472
(48 పేజీలలో ఆర్ట్ పేపర్ మీద వర్ణచిత్రాలు)

వెల :
₹ 800/- :: $100
మాత్రమే!

## మచ్చుకి కొన్ని ప్రత్యేకతలూ - లాభాలూ!

❖ రచయిత ముందు రాసిన స్క్రిప్ట్ సినిమా చిత్రీకరణ పూర్తయే సరికి మార్పులు చేర్పులు చేసుకోవడం సహజం. అసలు సిసలు స్క్రిప్ట్ చదివి ఆనందించే అవకాశం!

❖ భారత చలనచిత్ర రంగంలో సత్యజిత్ రే తర్వాత సినిమా చిత్రీకరణ కోసం సమగ్ర వివరాలతో సచిత్రంగా 'స్టోరీబోర్డ్'ను స్వహస్తాలతో తయారుచేసుకోవడం ఒకే ఒక్క బాపుగారికే స్వంతం! దాదాపు 300 పేజీల 'స్టోరీబోర్డ్' సొంతం చేసుకునే అదృష్టం!

❖ స్పెషల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ లాంటి మాటలను వినడమే! ఇప్పుడు వాటిని రూపొందించడానికి దర్శకుని కృషి గురించి తెలియజెప్పే వివరాలు తెలుసుకునే సౌలభ్యం!

❖ హనుమంతుడు ఆకాశంలో ఎగరడాన్ని ఎలా చిత్రీకరిస్తారు? కుశ లవులు చెట్టు ఊడలు పట్టుకుని అడవిలో ఎలా ఊగుతారు? సీతారాముల అయోధ్యా నగర ప్రవేశాన్ని ఎలా చిత్రీకరిస్తారు? - ఇలాంటి ఎన్నో సందేహాలకి 'అస్త్రోపదేశం - స్టోరీబోర్డ్', వర్ణచిత్రాలు సమాధానాలు చెప్తాయి!

❖ రచయిత తొలిగా రాసిన పాటలు సినిమాలో చాలా సందర్భాల్లో పూర్తిగా ఉండవు. 'పూర్తి' పాటల సాహిత్యం చదువుకునే భాగ్యం!

❖ కొన్ని సన్నివేశాలు చిత్రీకరణ జరుపుకున్నా అవి నిడివిలాంటి అనేకానేక కారణాలవల్ల విడుదలయిన చిత్రంలో కనబడవు. అవన్నీ దర్శించే గొప్ప అవకాశం!

❖ సినిమా సెట్స్ కోసం, గ్రాఫిక్స్ కోసం చిత్రకారుడు శ్రీ సురేష్ రూపొందించిన చిత్రాలు, శిల్పరూపాలు మరో ఆకర్షణ!

❖ యుద్ధ సన్నివేశాల చిత్రీకరణకు దర్శకుని ఊహాకల్పన : యానిమేషన్, గ్రాఫిక్స్ వారికి ఇచ్చిన సూచనలు, సలహాలు, సవరణలు ఏమిటున్నవి తెలుసుకోగలగడం!

❖ షూటింగ్ సన్నివేశాల రంగుల చిత్రాలు ఎన్నో చిత్రంలో కనిపించని నటీనటుల హావభావాల అపురూప వర్ణచిత్రాలు!

❖ శ్రీరామ పాత్రధారి బాలకృష్ణగారి విభిన్న నవరస హావభావాల వర్ణచిత్రాలు మరీ ప్రత్యేకం!

❖ అపురూప దృశ్యకావ్యం 'శ్రీరామరాజ్యం' చిత్ర నిర్మాణ రథసారథి శ్రీ యలమంచిలి సాయిబాబుగారి నిర్మాణతకు దర్పణం!

❖ బాపు రమణల సినీ విశ్వరూపానికి ప్రతిబింబం!

చిత్ర రచయిత శ్రీ ముళ్లపూడి వెంకటరమణగారి ప్రథమ వర్ధంతి, 'శ్రీరామరాజ్యం' శతదినోత్సవం ఫిబ్రవరి 24, 2012న కావడం కాకతాళీయం! అదే రోజున 'శ్రీరామరాజ్యం :: స్క్రిప్టు - స్టోరీబోర్డ్' గ్రంథం విడుదలయింది.

*ప్రతీ అభిమాని స్వంతం చేసుకోవాల్సిన అపురూప గ్రంథం ఇది!*
*ఈ గ్రంథం స్వంతంచేసుకోదలచుకున్నవారు*
*ఎడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సిందే తప్పదు!*

**ముఖ్యగమనిక :**

తొలి విడత ప్రింటయిన కాపీలు అయిపోయినవి.
మలి విడత ప్రింట్ అవుతున్న కాపీలు
కావల్సిన వారి కోసమే ఈ ప్రకటన!

*ఇది వాహిని బుక్ ట్రస్ట్ వారి 101వ ప్రచురణ!*

కాపీ ఒక్కంటికీ రు.800/- చొప్పున ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి, రిజిష్టరు పోస్టులో పంపడం జరుగుతుంది.
V.P.P. పద్ధతి లేదు.
Cheque / DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

Ph : 040 - 2707 1500
e mail : rachanavahini@gmail.com
*Mailing Address:*
***VAHINI BOOK TRUST***
***1-9-286/2/P, Vidyanagar***
***Hyderabad - 500 044***